# భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న సెలయేర్లు

**వై రామవరం,పెన్ పవర్,జూలై 13:** శనివారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని సెలయేర్లు, పిల్ల కాలువలు పొంగి ప్రవహి స్తున్నాయి. ఈనెల 15వ తేదీ నుండి తుఫాన్ ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయగా, ముందుగానే భారీ వర్షాలు కురుస్తున్నాయని స్థానికులు అంటున్నారు. శనివారం ఉదయం నుండి ఎడతెరిపిలేకుండా భారీ వర్షాలు కురుస్తుండడంతో, జనజీవనం స్తంభించింది. మండలంలో ఉన్న పెద్దేరు, కన్నేరు, దుమ్మకొండ కాలువ పొంగి ప్రవహిస్తున్నాయని స్థానికులు అంటున్నారు.



పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

# సెలవు రోజుల్లో పాఠశాలలు నిర్వహిస్తే విడిచిపెట్టం ఏఐఎస్ఎఫ్ .






**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.జూలై 13:**రెండవ శనివారం పాఠశాలలకు ప్రభుత్వం సెలవు దినం అయినా ప్రభుత్వం నిబంధనలతో మాకు ఎంటి పని అంటు శ్రీకాళహస్తి పట్టణంలోని కొన్ని ప్రవేటు విద్యాసంస్థలు తరగతులు నిర్వహించడం జరుగుతోంది. ఈ విషయం తెలిసిన అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల వద్దకు వెళ్లి విద్యార్థులకు సెలవు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కోగిలి ముని చందు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను యదేచ్ఛగా అతిక్రమిస్తూ ప్రవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు సెలవు రోజుల్లో కూడా విద్యాసంస్థలను నడిపిస్తూ విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తూ వారి ప్రాణాలు తీసే వరకు తీసుకెళ్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థికి ఫీజు ఒకే విధంగా కట్టించుకుని ఒకే టీచర్ పాఠం చెబుతూ విద్యార్థులు ఎందుకు పరీక్షల్లో ఫెయిల్ అవుతున్నారు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల నిర్వాహకులు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. అందరి తల్లిదండ్రుల దగ్గర ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి యొక్క ప్రతిభని బట్టి పాస్ అవడం ఫెయిల్ అవడం జరుగుతుంది అంటున్నారు. ప్రతిభ ఆధారంగానే ఫీజులు ఒక్కొక్కరు దగ్గర ఒక్కొక్క లాగా కట్టించుకునే దమ్ము మీకుందా అని ప్రశ్నించారు. ఎందుకు మీ పాఠశాలలో చేరాలి ప్రభుత్వం పాఠశాలలో ఎందుకు చేరకూడదో సమాధానం ఇచ్చి తీరాలి. ప్రతి ఒక్కరిని ఉత్తీర్ణులైయేలా విద్యాబోధనలు చేసి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా సెలవు దినాలలో విద్యార్థులకు మానసిక స్వేచ్ఛని లేకుండా చేస్తున్నటువంటి విద్యా సంస్థల పైన విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినప్పటికీ విద్యార్థికి మాత్రం ఎటువంటి స్వేచ్ఛ లేకుండా చేస్తున్నటువంటి విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు అభి,శివ,సతీష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రోగుల ఫిర్యాదుతో మంత్రి నిమ్మల

## రామానాయుడు ఆసుపత్రి తనిఖీ

-వర్షం కురుస్తున్న వార్డులు.. వంద పడకల భవనాలను ఆయన పరిశీలన
-పాత భవనం దుస్థితి. .కొత్త భవనం నాణ్యతా లోపాలపై మంత్రి అసహనం
-ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారంటూ మండిపాటు
-మరమ్మతులు.. త్వరితగతిన కొత్త భవనం పూర్తి చేయాలంటూ ఆదేశం



**పోడూరు, పెన్ పవర్,జులై-13:** పాలకొల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు వార్డుల్లోకి నీరు చేరడం, స్లాబ్ పెచ్చులూడి ప్రమాదంతో ఇబ్బందులు పడుతున్న రోగులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరిని ఆసుపత్రి నుంచి ఖాళీ చేసి వెళ్లిపోవాలని వైద్య సిబ్బంది సూచించడంతో పట్టణంలో అలజడి చెలరేగింది. ఈ క్రమంలో కొందరు రోగులు రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి వర్షం కురుస్తున్న వార్డులు, వంద పడకల ఆసుపత్రిని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డుల్లో స్లాబ్ పెచ్చులూడడం, గదుల్లోకి నీరు చేరడం, తెదేపా ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.12.60 కోట్లతో గత ప్రభుత్వంలో చేపట్టిన కొత్తభవన నిర్మాణ పనుల్లో నాణ్యతాలోపం పట్ల ఆయన తీవ్ర అసహనం చెందారు. ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నా పర్యవేక్షణ లోపంపై అధికారులపై మండిపడ్డారు. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంపై ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వెంటనే పరిస్థితిని చక్కదిద్దాలని ఆదేశించారు. ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. కార్యక్రమంలో నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, కర్నేని గౌరీ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు

# పాలకొల్లు వంద పడకల కొత్త ఆసుపత్రి

## పనులు త్వరలోనే పూర్తి చేస్తాం:

పాత ఆసుపత్రిలో చుక్కనీరు రాకుండా తాత్కాలిక మరమ్మతులకు ఆదేశం

ఇప్పటికే ఆసుపత్రులను క్షేత్రస్థాయిలో సందర్శించి చర్యలకు ఆదేశం

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల పటిష్టతకు కృషి



**పోడూరు, పెన్ పవర్ , జులై 13:** పాలకొల్లు వంద పడకల కొత్త ఆసుపత్రి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఆకస్మికంగా సందర్శించి పాత ఆసుపత్రిని, వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత ఆసుపత్రిలో స్లాబ్ పెచ్చులు ఊడడం, వర్షపునీరు వార్డుల్లోకి చేరడం గమనించారు. చుక్కనీరు రాకుండా తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. వైద్యం అందించడంలో ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. కొత్త ఆసుపత్రి 80 శాతం పూర్తయిందని, గదుల్లో, స్లాబ్పైన వర్షపునీరు నిల్వ ఉండడం గమనించి నెల రోజుల్లో పూర్తి చేసి అప్పగించాలని అధికారులకు సూచించారు. పాలకొల్లు పట్టణానికి అన్ని హంగులతో, పూర్తి సదుపాయాలతో ఆసుపత్రి ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వైద్యులు రోగులకు 24 గంటలు అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో రోగి వచ్చినా చేర్చుకొని వైద్యం అందించాలని సూచించారు తరచూ తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో లోపాలు కనిపించినా, రోగుల నుంచి ఒక్క ఫిర్యాదు వచ్చినా సంబంధిత వైద్యాధికారులను, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఏపీ మెడికల్ కార్పొరేషన్ ఇంజనీర్ల బృందం యస్. ఇ. కె.బలరామిరెడ్డి, ఈఈ బి.వి. గిరి, డిఈ యం.శ్రీనివాసరెడ్డి, ఆసుపత్రి సూపరిండెంటెంట్ – రవికుమార్, డీటీ సి. హెచ్. రవిరాజు, ఆర్.ఐ కె.వరలక్ష్మి, నాయకులు జివి, పెచ్చెట్టిబాబు, కర్నేని గౌరీనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి, ఏలూరు ఎస్పీలుగా

## నయీమ్ ఆస్మీ, ప్రతాప్ కిషోర్



పశ్చిమ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, జులై 13:**పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల ఎస్పీలను బదిలీ చేసిన వెంటనే నూతన ఎస్పీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పశ్చిమ గోదావరి ఎస్పీ అజిత్ వేజెండ్ల, ఏలూరు ఎస్పీ మేరీ ప్రశాంతి బదిలీ చేస్తూ వారి స్థానంలో నూతన ఎస్పీలను నియమించింది. ఈ మేరకు పశ్చిమగో దావరి ఎస్పీ గా ఆద్నాన్ నయీమ్ ఆస్మీ, ఏలూరు ఎస్పీగా కే ప్రతాప్ శివ కిషోర్ ను నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.